సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,19 జూలై 2024


# ఎంపీడీవో కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన చంద్రబాబు




**నరసాపురం,మేజర్ న్యూస్:** నరసాపురం ఎంపీడీవో ఎంవి రమణారావు సోమవారం అదృశ్యమైన విషయం తెలిసిందే. ఆయన ఆచూకీ కోసం పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంపీడీవో ఆచూకీ కోసం విస్తృతంగా గాలించాలని ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీడీవో భార్య సునీత, కుమారులతో సుమారు పది నిమిషాలు ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎంపీడీవో అదృశ్యం కావడానికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకునేలా ఆదేశిస్తామని చంద్రబాబు నాయుడు అన్నారు.

## కుండపోత వర్షం

# పొంగి పొర్లిన వాగులు

- అతలాకుతలమైన ప్రజలు




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోరెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకువాగులు పొంగటంతో ప్రజలు అనేకఅవస్థలుపడ్డారు. బంగాళాఖాతం వాయుగుణం కారణంగా భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి చెరువులుచేలు ఏకమయ్యాయి. వర్షాలకు పెద్దపెద్దచెట్లు పడిపోయాయి. భారీ వర్షం కురుస్తుడటంతో ప్రజలు ఇంటి నుండి బయిటకు రాలేదు. సహాయ చర్యల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజునియోజకవర్గంలోని బుట్టాయి గూడెం జీలుగుమిల్లి వేలేరుపాడు కుక్కనూరు మండలాల్లో వరద ప్రాతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. అధికారులతోసహాయచర్యల్లో ఎమ్మెల్యే బాలరాజు పాల్గోన్నారు. వరదప్రాంతాల్లోప్రజలుసురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలనిచూసించారు.

వరదల్లో చిక్కుకొనిఉన్నవారిని ఎలికాప్టర్ సహాయంతో రక్షించారు. అలాగే వేలేరుపాడు మండలం లో వరదల్లో చిక్కుకుని కారులో కుటుంబం గల్లంతుకాగాస్ధానికులు వారిని రక్షించారు .ప్రజలు అప్రమతతంగా ఉండాలని అదికారులు తానూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

# కొట్టుకుపోయిన దాచారం బ్రిడ్జి



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** బుధవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దాచారం సమీపంలోని గుండేటి వాగు బ్రిడ్జి కొట్టుకుపోయింది అందువల్ల గొమ్ముగూడెం సీతారామపురం అర్వాయి పల్లి నెమలి పేట దాచారం గుండుగూడెం గుండం బోరు లచ్చిగూడెం బెస్త గూడెం ఉప్పర మద్దిగట్ల ఇలా మొదలైన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి ఆ గ్రామస్తులు అందరూ ఏ వస్తువు కొనుక్కోవాలని ఆలోచించిన కుక్కునూరు మండల కేంద్రానికి రావాల్సి ఉంటుంది కానీ ఉండేటివాగు దగ్గర బ్రిడ్జి కొట్టుకుపోవడంతో ప్రజలు ఉదయం నుండి చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రతి సంవత్సరం వర్షాకాల సమయంలో ఆ విధంగా బ్రిడ్జి కొట్టుకుపోవడం దానికి అధికారులు తాత్కాలికంగా మట్టిబోసి చేతులు దులుపుకోవడం చేస్తున్నారని ఇప్పటికైనా శాశ్వత మార్గం చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏజెన్సీలో పొంగిన కాలువలు - నిలిచిపోయిన వాహనాలు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు అనే పద్యంలో ఏజెన్సీ ప్రాంత ంలోని కాలువలు పొంగి ప్రవహిస్తున్నా యి. రెడ్డి గణపవరం సమీపంలో జిల్లేడు కాలువ పొంగి ప్రవహిస్తుండడం తో వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచి పోయాయి. దీంతో ఆయా గ్రామాలకు వెళ్ళవలసిన ప్రజలు వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించి పోయింది . అల్లి కాలవ కోట రామచంద్రపురంలోని తూర్పు కాలువ పొంగి ప్రవహించింది. తాడితోట గ్రామ సమీపంలో ఓ ప్రైవేటు బస్సు విద్యార్థుల తో కాలువ మధ్యలో ఆగిపోవడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వరి చేలు పూర్తిగా నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఎవరు కాలువలు దాటవద్దని అధికారులు కోరుతున్నారు.

## ఏజెన్సీలో కుండపోత వర్షం

# ప్రమాద స్థాయిలో వాగులు





- వరదకు కొట్టుకుపోయిన అయిదుగురితో కూడిన కారు
- గ్రామస్తులు,రెస్క్యూ టీంల కృషితో సురక్షితంగా ఒడ్డుకు చేరిక
- హెలికాప్టర్ ను సకాలంలో పంపిన ఎంపి పుట్టా మహేష్ కుమార్
- రంగంలోకి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా పరిధిలోని ఏజెన్సీలో మంగళ వారం తెల్లవారు జామున నుండి కుండ పోత వర్షం కురుస్తోంది. దీంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని ప్రజలు ఇళ్ళల్లో నుండి బయటకు రాని పరిస్థితి నెలకొంది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గత పదేళ్ల లో ఇంత భారీ వర్షాలు కురవలేదని ప్రజలు అంటున్నారు. అల్లూరి నగర్ ,రెడ్డి గూడెం గ్రామాల మధ్యలో ఉన్న వాగులో ఓ కారు కొట్టుకు పోయింది. కారులో ప్రయాణిస్తున్న 5 మంది ప్రాణాలతో సురక్షితం గా బయట పడ్డారు. ఏలూరు యంపి పుట్టా మహేష్ కుమార్,పోలవరం యం ఎల్ ఏ చి ర్రి బాల రాజు ప్రమాదం జరిగిన సంఘటన పై వెంటనే స్పందించి హెలికాప్టర్ ను పంపారు. మండలంలోని రుద్రం కోట గ్రామానికి చెందిన గడ్డం సాయి కుమార్,జగదీష్,కుందన్ కుమార్,రాజమండ్రికి చెందిన తింగవరపు జ్యోతి,కారు డ్రైవర్ రామారావు లను గ్రామస్తులు, రెస్క్యూటీంలు గంటల పాటు శ్రమతో సురక్షితంగా బయటపడ్డారు. కాగా మండలంలోకి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వా రావు పేట మండలం గుమ్మడి పల్లి గ్రామంలో గల పెద వాగు ప్రాజెక్టు కు రెండు చోట్ల గండి పడింది. ఈ ప్రాజెక్టు కింద బాగాన వేలేరుపాడుమండలంలోనిఅల్లూరినగర్,మాదవరం,రెడ్డి గూడెం,ఒంటి బండ,కమ్మరి గూడెం గ్రామాల వేలాది మంది ప్రజలు ను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలవరం యంఎల్ఏ చిర్రి బాల రాజు భారీ వర్షాన్నిలెక్క చేయకుండా మండలానికి పయన మయ్యారు. ప్రజలకు అన్నీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఏలూరు యం పీ పుట్టా మహేష్ కుమార్ సైతం అప్రమత్తత విషయంలో అధికారులు అనునిత్యం వరదలను పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆదేశించారు. కారు ప్రమాద బాధితులను రక్షించేందుకు హెలికాప్టర్‌లను పంపారు. అశ్వారావు పేట మండలం నారాయణ పురం వద్ద గల కట్టా మైసమ్మ ఆలయం వద్ద భారీగా రోడ్డు పై ప్రవహిస్తున్న వరదకు 5కార్లు ,4 ఆటోలు,10 బైక్ లు చిక్కు కున్నాయి. ప్రయాణికులను రక్షించేందుకు హెలికాప్టర్ ఏర్పాటు చేశామని యంపి,యంఎల్ఏ తెలిపారు. మండలంలోని పెద్దవాగు, మేల్ల వాగు,ఎద్దు వాగు తదితరవాగుల వద్ద రెవెన్యూ, పోలీస్‌సిబ్బందిని కాపలాగా ఉంచారు. వర్షాలు తగ్గే వరకు ప్రయాణాలు నిలుపు కోవాలని యం ఆర్ ఓ చెన్నా రావు,యం పిడీఓ శ్రీహరి,టిడిపి మండల అధ్యక్షులు అమర వరపు అశోక్, జనసేన మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ కోరారు.

## శ్రీ మదన గోపాల స్వామి దేవస్థానంకు ఆవు, దూడ బహూకరణ




**తణుకు,మేజర్‌న్యూస్:** అత్తిలి మండలంలోని బల్లిపాడు గ్రామంలో వేంచేసి ఉన్న, ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ మదన గోపాల స్వామి వారి దేవస్థానానికి తొలి ఏకాదశి సందర్భంగా ప్రప్రథమంగా విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ శ్రీదేవి,నాగ వెంకట్ చైతన్య, దంపతులు గోవు,దూడకుప్రత్యేకపూజలు చేసి దేవస్థాన పురోహితులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, సత్యనారాయణ ఆచార్యులకు అందించారు. గోవు,దూడను విరాళంగా ఇచ్చారు. విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ,శ్రీదేవి, నాగ వెంకట సత్యప్రకాష్,గీతాశ్రీ నాగ వెంకట్ ,చైతన్య జ్ఞాన శ్రీ సాత్విక్ ,వీక్షా శ్రీ సాయి నాగమణి, శ్రీనివాస సుబ్రహ్మణ్యం హరిణి ,శ్రీనివాస్ సీతారాం ,వెంకటలక్ష్మి ,రాధావీరందరి ధన సహాయంతో ఈవో హరి గోపీనాథ్ ఆధ్వర్యంలో గోవునువిరాళంగా ఇవ్వడం జరిగింది. పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు గారపాటి ధర్మయ్య,గారపాటి బాబ్జి,ఎంపీటీసీ ప్రగడనాగేశ్వరావు,గారపాటి అశోక్ జనసేన నాయకులు ఆకుల రామచంద్ర,కసిరెడ్డి అప్పారావు ,బండి సోమేంద్ర,ప్రగడ శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు,కాళ్ల వెంకట సురేష్,కాళ్ల సూర్య ప్రకాష్, గునుపూడి నరేష్,విత్తం శెట్టిసూర్యచంద్ర రావు,కోరిపూరి వెంకటేశ్వరరావు, కాళ్లగోవిందు,పెచ్చేటి సత్యనారాయణ, రాజాన భాస్కర రావు,విత్తంశెట్టి తాతారావు, గుబ్బల సత్యనారా యణ,కాళ్ళ రామ శ్రీనివాస్,రాజాన నూకరాజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరుగకుండా ముందస్తు చర్యలు

- తమ్మిలేరు వరద వల్ల భారీవర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వాతావరణశాఖభారీ వర్షాల హెచ్చరికల నేపధ్యంలో జిల్లాలో భారీ వర్షాలు, వరదల వల్ల ఎటువంటి ప్రాణనష్టం, ఆస్థినష్టం కలుగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం స్ధానిక శనివారపుపేట, తమ్మిలేరు కాలువ లోబ్రిడ్జివద్ద ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్, నగరపాలక సంస్థ అధికారులతో కలసి కలెక్టర్ కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఈసందర్బంగావాతావరణ శాఖభారీవర్షాలుహెచ్చరికల దృష్టిలోఉంచుకుని సంబంధిత అధికారులు అప్రమత్తమై ప్రాణనష్టం,ఆస్ధినష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో మూడు పాయింట్లు వద్ద సంబంధిత అధికారులు 24గంటలుపర్యవేక్షణలోఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డివోఎన్ఎస్ కెఖాజావలి, ఇరిగేషన్ అధికారులు ఇఇదేవప్రకాష్, డిఇ అర్జున్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిఎస్పీశ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు గాయత్రి తదితరులు ఉన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం/పెంటపాడు,మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు విధివిధానాల్లో సంసిద్ధంగాఉండాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయమైన సందర్భంలో మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందితో ఆయన అత్యవసర సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టం జరిగే వరకు వేచి చూడకుండా ముందుగానే చర్యలు తీసుకునే విధంగా అన్ని శాఖల అధికారులు మూడు రోజులపాటు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. శానిటేషన్ అధికారులతో ఆయన మాట్లాడుతూ నీరు నిలిచిన చోట అడ్డంకిగా ఉన్న ఎటువంటి నిర్మాణాలైనా తొలగించి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఏడిఈతో పాటు ప్రభుత్వాసుపత్రి సూపరెన్నెంట్, రెవెన్యూ, ఇరిగేషన్, తదితర అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. ఏలూరు కాలువకు సంబంధించి విజ్జేశ్వరం వద్ద నుండి నీటి విడుదల తగ్గించాలని అధికారులకు ఆయన సూచించారు. 24 గంటలు అధికారులతో పాటు ప్రజా శ్రేయస్సు కోసం తాను అందుబాటులో ఉంటానని నియోజకవర్గ ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకునే బాధ్యత తాను తీసుకుంటున్నట్లుగా తెలిపారు.

అధికారులు ఎవరైనా సెలవుల్లో ఉంటే వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. ఎర్ర కాలువ పరివాహక ప్రాంతాల్లో రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే నాయకర్ కార్యాలయానికి వచ్చిన మంత్రి వాసంశెట్టి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** రామచంద్రపురం శాసన సభ్యులు లేబర్, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ అండ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం నరసాపురం ఎమ్మెల్యే కార్యలయానికి విచ్చెసారు. సందర్భంగా శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆయనను సాధరంగా ఆహ్వానించి నియోజకర్గంలో పలు సమస్యలు గురించి చర్చించి వినతి పత్రం అందించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయలాని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఎంపీ పుట్టా మహేష్ ఫోన్

- భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. జిల్లాలో అత్యధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అందరిని అప్రమత్తంగా ఉంచాలని జిల్లా కలెక్టర్,ఎస్పీ లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఫోన్ చేశారు. వెలేరుపాడు పెద్దవాగులో కొట్టుకపోయిన కారు ఆచూకీ కోసం అవసరమైతే హెలికాప్టర్ ను వాడాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా వైరల్ ఫీవర్స్,ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వైద్యులను, సానిటరీ డిపార్ట్మెంట్ ను అందుబాటులో ఉంచాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అత్యవసర సమయంలో ఈ క్రింది నంబర్స్‌కు సంప్రదించగలరు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం 9198855 19299 వరద సహాయ నెంబర్ 9183339 05022 అని తెలిపారు.

# గర్భవతులకు అవగాహన సదస్సు



**ద్వారకతిరుమల,మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జంగారెడ్డిగూడెం పరిధిలో మండలంలోని మిషన్ శక్తి 100 రోజులు ప్రోగ్రాంలో భాగంగా 5వ వారం ఐసిడిఎస్‌సి డిపిఓ బ్యాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మిషన్ శక్తి, మహిళలను, పిల్లలను, రక్షించడం బాలల హక్కులు, స్వధార్ హౌస్ స్టాప్ డయేరియా, పి ఎం ఎం వి వై పథకం గర్భవతులను, 8 వారాలకు నమోదు చేసుకోవటం గురించి పలు కార్యక్రమాలపై తల్లులకు గర్భవతులకు కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి మేరీ, మణి, జి ఎం ఎస్ కె సుజనా, ఏఎన్ఎం రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, అంశాలు, పిల్లలతల్లులు, గర్భవతులు, కిషోర్ బాలికలు, పాల్గొన్నారు.

# ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి



**19వ తేదీ ప్రభుత్వ పాఠశాలలకు సెలవు**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** వర్షాలు తగ్గేవరకు ప్రజలందరూ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్య తేజ తెలిపారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ వద్ద గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రావద్దని సూచించారు. భారీ వర్షాలు రావడంతో కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయని కారు వారి దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సమయంలో అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని వారికి సమాచారం అందించాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు సురక్షితంగా ఉండాలని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి ఈనెల 19వ తేదీ ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు ఆయన తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి





**- మత్స్య సంపద నాశనం కాకుండా చర్యలు**
**- పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**
**- ఎమ్మెల్యేలు నాయకర్,బొలిశెట్టి ,జిల్లా కలెక్టర్ నాగరాణి**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ అమల్లో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఏలూరు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపీ) ఖరారు కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సి.ఆర్.జెడ్) నోటిఫికేషన్, 2019 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపీ) తయారు చేయడం జరిగిందన్నారు. తీరప్రాంతాల్లోని మత్స్యకార సంఘాలు, ఇతర స్థానిక వర్గాలకు జీవనోపాధి భద్రతతో పాటు,తీరప్రాంతాలు, సముద్ర ప్రాంతాల ప్రత్యేక పర్యావరణాన్ని పదిల పరచడం రక్షించడం, లక్ష్యం అన్నారు. నరసాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ పేరుపాలెం బీచ్ టూరిజంగా అభివృద్ధి చేస్తే నరసాపురం నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు శుద్ధి చేయకుండా నేరుగా సముద్రంలో కలియుట వలన మత్స్య సంపద నశించి మత్స్యకారుల జీవనాధారం కోల్పోతున్నారు అన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సి.జెడ్.ఎం.పీ అందరికీ ఉపయోగపడుతుందని, పరిశ్రమల ద్వారా వచ్చే విష వాయువులు వ్యర్థ పదార్థాల గోదావరిలోను, కాలువల్లోనూ కలవడం వలన అనేక అనర్థాలు జరుగుచున్నాయని అన్నారు.టూరిజం రీజినల్ డైరెక్టర్ పి.స్వామి నాయుడు మాట్లాడుతూ పేరుపాలెం ,కేపీ పాలెం,పిచ్చు లంకతోపాటు కనకదుర్గ బీచ్,మోల్ల పర్రు బీచ్,పీఎం లంక బీచ్ వేముల దివి బీచ్ కూడా సిఆర్‌జెడ్ పరిగినలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబారీష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, ఏసి జెడ్ ఎంఏ విజయవాడ ఎస్ కె సుభాన్, ఎన్ సి ఎస్ ఇ.ఎం చెన్నై యోగరాజు,జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ వి ఎస్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్ణయించుకోవాలి

**: ఎమ్మెల్యే బొలిశెట్టి**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** చదువుకునే సమయంలోనే విద్యార్థులు భవిష్యత్తులో తమ టార్గెట్ నిర్దేశించుకోవాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మాగంటి ఫంక్షన్ హాల్‌లో ఆత్మబంధువులు ఏర్పాటుచేసిన శివశక్తి ఫౌండేషన్ టాలెంట్ టెస్ట్ బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వార్థం లేకుండా విద్యా వైద్య రంగాల్లో ఆత్మ బంధువుల పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.

ఆత్మ బంధువుల సభ్యుడు కొలనవాడ పెద్ద కృష్ణంరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఎంతమంది వచ్చినా ఉచిత వైద్యం అందించడం సామాన్యమైన విషయం కాదని కృష్ణంరాజు అభినందనీయులు అన్నారు. సైన్స్ కాంపిటీషన్లో మొదటి రెండవ బహుమతులు సెయింట్ ఆన్స్ విద్యాసంస్థకు చెందినకిరణ్ సాయి,స్నేహ శ్రీ,మూడో బహుమతి భాష్యం స్కూల్‌కు చెందిన ప్రవీణలకు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందించారు.

# ఆడపిల్లలపై వివక్షత తగదు




**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఆడపిల్లలపై వివక్షత ప్రదర్శింపక వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని సర్పంచ్ దారం సుధ పేర్కొన్నారు. ముదినేపల్లి మండలం బొమ్మనంపాడు గ్రామంలో సింగరాయపాలెం అంగనవాడి సెక్టార్‌లో భేటీబచావో- భేటీపడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి సమాజంలో బాలికలు జాగరూకతో వ్యవహరించి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని తీసుకుని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. శారీరక వ్యాయామంతో పాటు చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ ప్రసన్న, ఉపాధ్యాయురాలు అరుంధతి, ఎంఎల్ హెచ్‌పి స్వాతి ,ఏఎన్ఎం జ్ఞానేశ్వరి,ఆశా వర్కర్లు ,అంగనవాడి సిబ్బంది, గ్రామస్తులు ,కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పితో ఎక్సయిజ్ సూపరింటెండెంట్ భేటీ



ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ను జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ కుమరేశ్వరన్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం పూలమొక్కను అందించి మర్యాపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు.

## జనసేన సభ్యత్వం వరం లాంటిది - ఎమ్మెల్యే నాయకర్




**నరసాపురం,మేజర్ న్యూస్:** జనసేన క్రియాశీలక సభ్యత్వం ప్రమాదాలకు గురైన వారికి వరం లాంటిదని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గత ఏడాది జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకుని ప్రమాదానికి గురైన బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. తోట మణికంఠ రూ.27,147, రచ్చపోతుల నాగ ప్రవీణ్‌కు రూ.42,500, కాసా ఏసురాజుకు రూ.15,077 రూపాయల చెక్కులను ఆయన అందించారు.నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యాల యంలో ఈ నెల 18 నుంచి 28 వ తేదీ వరకు నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం వారి కుటుంబాలకు ఎంతో క్షేమదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గం జనసేన టీడీపీ బీజేపీ నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పి యం లంకలో మత్స్యకారుల ధర్నా




**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని పెదమైన వానిలంక లో మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్రావు మాట్లాడుతూ వేట నిషేధ బృతి ఈ సంవత్సరం అనగా ఎలక్షన్ కారణంగా నిలిచిపోయిన చేపల వేట నిషేధ బృతి ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు నెలకు పదివేలు చొప్పున రెండు నెలలకు 20వేలు ఇవ్వాలని, నిత్యవసర సరుకులు ఇచ్చి మత్స్యకారుల కుటుంబాలకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా మండలంలోని బియ్యపుతిప్ప,వేములదీవి తూర్పు, వేములదీవి పడమర, చినమైనవానిలంక, పెదమైనవాని లంక, తదితర గ్రామాలలోని మత్స్యకారులు ప్రతిరోజూ సముద్రంపై వేటకు వెళ్తూవుంటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తిరుమాని రామారావు కొక్కిరిగడ్డ నాగ వెంకటేశ్వర్లు పొన్నమండ ధర్మరాజు పొన్నమండ శ్రీను పోతా బత్తుల లక్ష్మయ్య తిరుమని గోవిందరాజు తిరుమని అర్జున్ రావు తిరుమాని వెంకటేశ్వర్లు పొన్నమండ ముత్యాల రాజు తిరుమని రామకృష్ణ తిరుమాని సంతోషం సంకరపు వెంకటేశ్వర్లు తిరుమణి కనకరాజు సంకరపు దాసు తిరుమాని శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ వారి సూచనలు రెండు మూడు రోజులు పాటు ఏలూరు జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతం నమోదు అవుతుంది అని హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ కోరారు. ఉరుములు మెరుపులు పడుతున్న సమయాలలో పచ్చని చెట్లు నీడలో ఉండకూడదని అదే సమయంలో సెల్ ఫోన్ లను వినియోగి ంచడం వలన ప్రమాదాలు జరుగుతాయని,కరెంటు స్తంభాలు వద్ద తగిన జాగ్రత్తలను ప్రజలు తీసుకోవాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు కరెంటు స్తంభాల వద్ద ఉన్న వైర్లను ముట్టుకోరాదని హెచ్చరికలు చేయాలని ఆదేశించారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్నటువంటి వర్షాలు కారణంగా వాగులు వంకలు, కాలువలలో ఎక్కువ నీరు ప్రవహిస్తూ ఉంటుందని ప్రవాహానికి ఎదురుగా వెళ్లి ప్రాణాపాయాలు తెచ్చుకోకూడదని ప్రవాహ వేగాన్ని అంచనా వేస్తూ ప్రజలు వారి వారి గమ్యస్థా నాలకు చేరాలని ఎస్పి సూచించారు.

# పరిశుభ్రతపై టీచర్‌లకు శిక్షణ



**ఏలూరు,మేజర్ న్యూస్:** సి ఆర్ రెడ్డి పబ్లిక్ పాఠశాలలో డేటాల్ బానేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ,సార్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మొదటి బ్యాచ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ఈ ట్రైనింగ్‌లో 75 మంది సైన్స్,నోడల్ టీచర్స్ హాజర య్యారు. ముఖ్య అతిధిగా డిప్యూటీ విద్యా శాఖ అధికారి అల్లూరి రవి ప్రకాష్,మండలం విద్యా శాఖ అధికారి ఆర్.రంగయ్య హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత సంప్రదాయం ను ఏవిదంగా సుస్థిరంగా తీసుకెళ్లాలని శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ టీచర్స్ కి శాలువా,మెమోంట్ తో అభినందిచడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో డిబిఎస్ఐ పాజెక్ట్ స్టేట్ మేనేజర్ ఎఎస్ కుమారి,ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ జి.నళిని, ప్రాజెక్ట్ మేనేజర్ డా.లక్ష్మి తోడేటి,రిసోర్స్ పర్సన్ జి.ప్రసాద్ పాల్గొన్నారు.

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నెలరోజుల్లో అప్పజెప్పాలి

**- ఇంజనీర్లకు మంత్రి డాక్టరు నిమ్మల ఆదేశాలు**

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** గురువారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, పేషెంట్లును, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను, యోగక్షేమాలను మంత్రి రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు అడిగి తెలుసుకున్నారు. ఇంజనీర్లు, వైద్యాధికారులతో మంత్రి సమీక్షించారు.


అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ఆనాడు యాభై పడకల ఆసుపత్రి నుండి వంద పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేయుటకు రూ 1260 కోట్లు నిధులు మంజూరు చేసి,టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు. రెండు సంవత్సరాల పూర్తి అవ్వాలని అగ్రిమెంటు చేసుకున్నను అయిదు ఏళ్లు పూర్తయిన పూర్తి అవ్వని పరిస్థితి అని అన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో త్వరలో వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభోత్సవం చేసుకుని,పాలకొల్లు పట్టణ,పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ కార్పొరేషన్ డిఈ యం.శ్రీనివాస రెడ్డి,



ఆసుపత్రి సూపర్డెంటు డా.రవి కుమార్, వైద్యులు కె.వై.ఎన్ వర్మ, గీతాకుమారి, శ్రావ్య, సంతోష్ కుమార్, అనిత, జనార్ధన్, లావణ్య, పియూష, కల్యాణి, నర్సింగు సుపర్డెంటు విజయకుమారి, హేడ్ నర్సులు నాగ లక్ష్మి, సుజాత, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు,ముప్పిడి సత్యనారాయణ, పొట్నూరి శ్రీనివాస్, పెచ్చెట్టి చంద్ర మౌళి, చిన్నిమిల్లి గణపతి రావు,వట్టం గణేష్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కొత్తూరు నిర్వాసితులు

**- మర్రిపాడు కాలనిలో ఇళ్లు కేటాయించాలి**
**: ఎమ్మెల్యే బాలరాజుకి వినతి**



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** కొత్తూరు గిరిజన నిర్వాసితులకు మర్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనిలో వారికి కేటాయింపు చేసిన ఇల్లులు వారికి ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టీ నాగేంద్రరావు కోరారు.గురువారం నాడు కొత్తూరు నిర్వాసితుల సమస్యలుపై సీపీఎంపార్టీఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలరాజుకి వినతిపత్రాన్ని నిర్వాసితులు అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ మండలంలోని కొత్తూరు గ్రామంలో 63 కుటుంబాలకు చెందిన గిరిజన పేద నిర్వాసితులు తాటి ఆకులు,గడ్డి ఇళ్లలో నివాసం ఉంటున్నారు అని ఆ ఇల్లులు వర్షానికి, ప్రకృతి విపత్తులకు కూలిపోయే స్థితిలో ఉన్నందున మర్రిపాడు ఆర్ అండ్ ఆర్ కాలనిలో వారికి కేటాయించిన ఇళ్ళకు వారు వెళ్లారని వెళ్లకు ముందు అధికారులకు విన్నవించుకుంటే 45 కాంటూర్‌లో ఉన్నారు. మిమ్మల్ని తరలించడం కుదరదు అని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ ఇంట్లో ఉండలేక వారు స్వతహాగా వెళ్లారని నాగేంద్రరావు అన్నారు. నీరు కావాలంటే చాల దూరం వెళ్లి తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం కొత్తూరు నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించి,వీరికి ఆలోట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని నాగేంద్రరావు కోరారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో మీ సమస్య పై మాట్లాడతాను అని మీ అందరికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు యర్రం సాయికిరణ్ నిర్వాసితులు మిడియం నాగరాజు,సోడే రవి,ఊకె ముత్తయ్య, మిడియం తిరుపతమ్మ,మౌనిక, లక్ష్మీ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యత అందరి పై ఉంది

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం/నరసాపురం,మేజర్ న్యూస్:** గోదావరి జలాలు, సముద్ర తీర ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలను పారవేయడం ద్వారా జరుగుతున్న నీటి కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం నరసాపురంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సముద్ర తీర ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధికి ఆటంకం కాకూడదని అభిప్రాయ పడ్డారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఆయన వాతావరణ,పర్యావరణ మంత్రిత్వ శాఖల అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. మురుగునీరు పోవడానికి అవుట్ లెట్ లేకపోవడంతో గోదావరి జలాలతో ప్రవహించే ఏలూరు కాలువలోకి వ్యర్థాలు కలుస్తున్నాయని ఈ సమస్య పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని ఆయన అధికారులను కోరారు. ఎప్పటినుంచోఅపరిచిత్రతంగా ఉన్న తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పునఃప్రారంభించి మురుగునీరు నల్లజర్ల రోడ్డులో ఉన్న మురుగు కాలువకు అనుసంధానం చేసే దిశగా యాక్షన్ ప్లాన్ రూపొందించామని చెప్పారు.

# మాజీ డిసిసిబి చైర్మెన్ కరాటంతో జనసేన నేతల భేటీ

**ఏలూరు,మేజర్ న్యూస్:** మాజీ డిసిసిబి చైర్మెన్,ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబుని గురువారం జంగారెడ్డిగూడెంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా జనసేన నేతలు కలిశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు,చింతలపూడి నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ మేకా ఈశ్వరయ్య కలుసుకున్నారు.

# హెల్మెట్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చు

**- న్యాయమూర్తి విజయదుర్గ**




నర్సాపురం,మేజర్ న్యూస్ : ఉన్నత న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సే వాధికారా సంస్థ అధ్యక్షురాలు 10 వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ అధ్యక్షతన ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్(శిరస్త్రాణం) ధరించి తమ ప్రాణాలను ప్రమాదాల నుండి కాపాడుకోవాల నే ఉద్దేశంతో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వన్ - కె వాక్ ర్యాలీ నీ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ వినియోగం పై అవగాహన కలిగి ఉండాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడవచ్చునని హెల్మెట్ ధరించడం వల్ల కొంత వరకు మరణ ప్రమాదం నుండి కాపాడుకోవచ్చుఅన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి జి గంగ రాజు,జూనియర్ డివిజన్ సివిల్ న్యాయ మూర్తులు ఆర్. వరలక్ష్మి, కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి.హెచ్ దానయ్య నాయుడు, కార్యదర్శి ఆర్.జి కుమార్,న్యాయవాదులు, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ వై.ఎన్ కళాశాల, సూర్య కళాశాల విద్యార్థులు,ఎన్.ఎస్.ఎస్ కో- ఆర్డినేటర్‌లు,నర్సాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితరులు, పానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు ఉచిత పంపిణీ



**కైకలూరు,మేజర్ న్యూస్:** ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఏ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కైకలూరులోని వెలమపేట పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి, సంస్థ వ్యవస్థాపకులు ఏస్.పి. మ్యాస్ట్రో వారి మార్గదర్శకత్వంలో, యువతకోసం వారు చేస్తున్న సేవలు అభినంద నీయమని తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు తిరుమలరిషి, సభ్యులు వంశీ, హుస్సేన్ బాషా, సలహాదారు సత్యనారాయణ,వార్డ్ సభ్యులు గాలిబాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దానంప్రసాద్,అధ్యాపకసిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

# నేడు జంగారెడ్డిగూడెంలో సిపిఎం సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 19వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జంగారెడ్డిగూడెం సిపిఎం కార్యాలయంలో సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ సభ్యుల సమావేశం జరుగుతుందని, 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జంగారెడ్డిగూడెంలోని రోటరీ క్లబ్ హాల్ నందు సిపిఎం జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశాలకి సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు,మంతెన సీతారాం హాజరవుతారని తెలిపారు.

# జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు




**కైకలూరు,మేజర్ న్యూస్:** నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బెల్లపు కొండ వెంకన్నబాబులి ఆధ్వర్యంలో కైకలూరులోని పెద్ద మసీదు సెంటర్లో జనసేన పార్టీ కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగును. ఈసందర్భంగా జనసేనపార్టీ నాయకులు వెంకన్న బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలందరూ ఈ క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించుకొని కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. జనసైనికులు అందరూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఉచ్చుల సుజాత మాట్లాడుతూ జనసేన పార్టీలో ఉంటూ క్రమశిక్షణ దాటి ప్రవర్తించిన వారిని హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిపార్టీకిచెడ్డ పేరు తెచ్చిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

ఎక్కువ సభ్యత్వాలు చేసే వాలంటరీలకు ప్రథమ బహుమతి 7777 రూపాయలు, ద్వితీయ బహుమతి -5555 రూపాయలు, తృతీయ బహుమతి -3333 రూపాయలుగా ప్రకటించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు,జనసేననాయకులుమైగాపుల రామాంజనేయులు ,వీరంకి వెంకటేశ్వరరావు, చెన్నం శెట్టి నందకిషోర్, వేల్పూరి నానాజీ, తణుకుల రవితేజ, ఐటీ కోఆర్డినేటర్ కడిమి శివ బాబు, ఓడుపు రాజేష్, గోల్కొండ గిరి, క్యానం లక్ష్మి,గుర్రంఅరవింద్,సుంకర సురేష్ నాయుడు, ఉచ్చులమహేష్,బట్టుదివ్య, హనుమకొండ మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పితానిని కలిసిన ప్రజా ప్రతినిధులు

**- పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలి**



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పార్టీలకుఅతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రీ వెంకటనారాయణ రెడ్డి(వాసు రెడ్డి) మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కోరారు. గురువారం కొమ్ము చిక్కాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆచంట నియోజకవర్గం ఎంపికైన సందర్భంగా పితాని సత్యనారాయణను పెనుమంట్ర ఎంపీపీ,వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, అభినందించారు. ఎన్నికల్లో ఎవరి పార్టీకి వారు ఓట్లు వేస్తారని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిదులను కలుపుకుంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నది తన లక్ష్యమని పితాని సత్యనారాయణ వివరించారు. ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు సేవ చేసేందుకు ఎంపిక కాబట్టారని ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షుడు కర్రివెంకటనారాయణ రెడ్డి (వాసు) మండల పరిషత్ఉపాధ్యక్షులు వాసంశెట్టి కిరణ్,ఈది అనితపెనుమంట్ర ఎంపీటీసీ చింతపల్లి మంగాదేవి, నెలమూరు ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి, జుత్తిగఎంపీటీసీ మండ్రుశాంతి కుమారి, ఆలమూరు ఎంపీటీసీ పలివెల ఆశలత, సత్యవరం ఎంపీటీసీ గెడ్డంఈశ్వరుడు, సర్పంచులు వనుం సూర్యనారాయణ, తమనంపూడి వీర్రెడ్డి, ముదునూరి నాగరాజు,గూడూరి దేవేంద్రుడు,కాకర రాజేశ్వరరావు, బుర్ర రవికుమార్, కుచ్చర్లపాటి మంగతాయారు, కొవ్వూరి మధువాణి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి సెక్రెటరీ మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఐ శ్రీనివాసమూర్తి హెల్మెట్ ధారణ- ప్రమాదాల నివారణ అంశం పైన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనదారులే కాకుండా వెనకాల కూర్చుని ప్రయాణిస్తున్న తోటి వాహనదారులు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బుల్లి కృష్ణ మాట్లాడుతూ చట్టాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అభినేని విజయ్ కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు,ప్రిన్సిపల్ యూనివర్సల్ జడ్జి ఎస్ వాసుదేవ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రఘునాథ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్లు, ఎస్.వి.ఆర్.కె.డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ట్రాఫిక్ సిఐ వెంకట సత్యనారాయ, ఎన్జీవో రాజారావు, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.డి.ప్రసాద్, ప్యానల్ లాయర్లు పి. వెంకటేశ్వరరావు, జి వి భాస్కర్,కోర్టు సిబ్బంది పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి నాంచారాయ్యను అరెస్ట్ చెయ్యాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్:**ఎస్సీ కులానికి చెందిన పారిశుధ్య కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన దళిత ద్రోహి మేడూరి నాంచారాయ్యను తక్షణమే అరెస్ట్ చెయ్యాలని కైకలూరు సర్పంచ్ మేరీ నవరత్న డిమాండ్ చేశారు. బాధితురాలు స్వయంగా పోలీసువారికి ఫిర్యాదు చేసి అట్రాసిటీ కేసు నమోదయ్యి నెలలు గడుస్తున్నా బాధితురాలుకు న్యాయం జరగలేదని అన్నారు. ఎస్సీ మహిళను లైంగికంగా వేధించిన నాంచారయ్య అరెస్టుకు భయపడి పోలీసుల నుంచి తప్పించుకొని ఎవ్వరికీ కనపడకుండా మూడు నెలలు అజ్ఞాతంలోకి వెళ్లాడని ప్రస్తుతం నన్నెవరూ ఏమిచేయాలేరని పోలీసులను మేనేజ్ చేసానని బహటంగానే అంటూ బాధితురాలి ముందే తిరుగుతున్నాడని అన్నారు. కైకలూరు పోలీసు స్టేషనులో 62/2024గా నమోదు అయిన కేసులో పురోగతి లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని,దళిత సర్పంచ్ అయిన నన్ను చెప్పుకోలేని భాషలో దుర్భాషలాడుతూ అవమాన పరుస్తూ మానసికంగా వేధిస్తున్నాడని అన్నారు. దళిత సర్పంచ్ అధ్యక్షతన జరుగు పంచాయతీ సమావేశాలకు రాకూడదని పబ్లికులోనే వ్యాఖ్యనించి గత మూడు సమావేశాలకు హాజరు కాలేదని, ఇప్పుడు వార్డు సభ్యులు కూడా హాజరుకాకుండా సమావేశాలను నిలుపుదల చెయ్యాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు.

ఇప్పటికే నాంచారాయ్యపై పలు కేసులు నమోదయ్యాయని వాటన్నిటిని త్వరత గతిన విచారణ చేసి శిక్ష పడేటట్టు చెయ్యాలని డిమాండ్ చేశారు. త్వరలో పూర్తి ఆధారాలతో కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి మేడూరి నాంచారయ్య ఆగడాలపై ఫిర్యాదు చేయనున్నామని గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి తెలియజేశారు.

# ఏలూరు ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూం

**ఫోన్ నెంబర్ 08812 232044**

**ఏలూరు,మేజర్ న్యూస్:** భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో ఏలూరు ఆర్డీవో కార్యాలయంలో ఫోన్ నెంబర్ తో 08812 232044 కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు ఆర్డీవోఎన్ఎస్ కెఖాజావలి తెలిపారు. మూడు షిఫ్టుల్లో పని చేసేలా సిబ్బందిని నియమించమన్నారు. ప్రజలు వారి ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉంటే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# పేదల కళ్ళల్లో ఆనందం కోసమే అన్న క్యాంటీన్

**- పాలకొల్లులో ఐదేళ్లుగా కొనసాగుతున్న భోజనాలు**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** జగన్ అధికారంలోకి రాగానే పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను అర్ధాంతరంగా రద్దు చేశాడని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గురువారం దాతల సహకారంతో ఆయన ఐదేళ్లుగా కొనసాగిస్తున్న అన్నా క్యాంటీన్ ఉచిత భోజనాలను రోగులు, వారి బంధువులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ మూసివేసిన రోజున వచ్చిన పేద ప్రజలు ఉసురుమని ఉండగా హోటల్ నుంచి భోజనాలు తెచ్చి పెట్టడం జరిగిందని వారి కళ్ళల్లో కనిపించిన ఆనందం చూశాను అన్నారు. కష్టమైన సరే పాలకొల్లులో అన్న క్యాంటీన్ కొనసాగించాలని పిలుపు ఇవ్వగా దాతల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు పేదల ఆకలి బాధ తీర్చేలా భోజనాలు పెడుతున్నామని అన్నారు. మళ్లీ పేదలకు ఆకల బాధ తీర్చేలా వచ్చే ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను స్వయంగా భోజనాలు వడ్డించడం వ్యక్తిగతంగా ఆనందంగా ఉందన్నారు.

# ఎంపీడీవో కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బండారు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం, కానురు మహాదేవపురం కాలనీలో నరసాపురం ఎంపీడీవో ఎంవి రమణారావు కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్, దేవినేని ఉమాతో కలిసి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు. పరామర్శించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటరమణ రావు చాలా క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో అధికారంలో ఉన్న నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ధనదహం వల్ల వారు చేసిన తప్పులు క్రింది స్థాయి అధికారుల మీదకు నెట్టివేయడం వారిని బాధ్యులు చేయటం వల్ల నిజాయితీ నిబద్ధతగా ఉన్న ఇటువంటి అధికారులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

నరసాపురం రేవు పాటదారుడు చెల్లించవలసిన రూ.55 లక్షలు చెల్లించకుండా ఎంపీడీఓ వెంకట రమణ ను మానసికంగానే కాకుండా బెదిరింపులతో ఇబ్బంది పెట్టారని కుటుంబ సభ్యులు వాపోయారని అన్నారు.

ఎంపీడీవో అదృశ్యం కేసు విచారణ వేగవంతం చేసి, ఎంపీడీవో అదృశ్యానికి కారకులైనవారిని సమగ్రమైన విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

# పుట్టినరోజు నాడు మండా ప్రసాద్ దాతృత్వం

**- నిరుపేదలకు,అభాగ్యులకు పౌష్టికాహారం పంపిణీ**



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు, అభాగ్యులకు చేయూతగా నిలిచారు మండా ప్రసాద్. పెనుగొండ మానవత సంస్థ ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల తెలుగుయువత అధ్యక్షులు,స్థానిక పెనుగొండ 9వ వార్డ్ మెంబర్ మండా ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు సుమారు 10 వేల రూపాయల విలువ కల్గిన పౌష్టికాహార ప్యాకెట్ లను ఎన్. ఆర్. కే. విల్లా నందు జరిగిన సమావేశం నందు పంచిపెట్టారు. మండల అధ్యక్షులు ఎన్.విజయ రామ రాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షైక్ మస్తాన్, కోశాధికారి ఎలమర్తి నరసింహమూర్తి, పూర్వ కోశాధికారి నరసింహ మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు కర్రి నరేంద్ర రెడ్డి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు,తెలుగుదేశం నాయకులు మిత్రులు మరియు రామోజు కృష్ణ కిషోర్, కొమ్ముల రామ కృష్ణ,జామియా, కొల్లి పెదబాబు, దత్తు,నవీన్, సూర్యనారాయణ, కట్టా గణేష్, తుమ్మలపల్లి రవి, సత్తిబాబు, మర్న ప్రసాద్ కామాక్షి సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పనపల్లి అప్పారావు, చెల్లూరి యేసు, రామోజు బాబీ, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం

**- నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణిబాబు సారధ్యం**



**నూజివీడు,మేజర్ న్యూస్ :** జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు గురువారం ప్రారంభించారు.

మూడు సంవత్సరాలుగా దిగ్విజయంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమమే ముఖ్యంగా, కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ వారికి ఎటువంటి ఆపద వచ్చిన వారికి వారి కుటుంబానికి అండగా ఉండడానికి క్రియాశీలక సభ్యత్వం ద్వారా 50వేల రూపాయలు ఏదైనా ప్రమాదం జరిగి ఆసుపత్రిలో ఉంటే వైద్య ఖర్చులకు, దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే 5 లక్షల రూపాయలు కార్యకర్తల కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అందిస్తున్నారు..

నూజివీడు నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల కన్నా ఎక్కువగా ఈసారి నాలుగో సంవత్సరం క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయించడానికి 50 మంది వాలంటీర్లను నియమించడం జరిగిందని బర్మా ఫణి బాబు అన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ,వీరమహిళలు ,జనసైనికులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలకు రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 25 వరకు పెంచినట్టు ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.గుత్తా గిరిబాబు తెలియజేశారు . డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరదలుచుకున్న విద్యార్థులు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు కళాశాల మరియు కోర్స్ ఎంపికను ఈ నెల 26 నుండి 29 వరకు ఆన్లైన్లో చేసుకోవాలని తెలిపారు.

ఆసక్తి గల విద్యార్థులు కోటదిబ్బ నందలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత సహాయ కేంద్రమును సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలూరు నందు బిఏ హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ జువాలజీ, బిఎస్సీ మ్యాథమెటిక్స్,బిఎస్సి కంప్యూటర్ సైన్స్ కోర్సులు కలవని తెలియజేశారు.

# మనకోసం మనం సంస్థ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ



**పోడూరు,మేజర్ న్యూస్ :** మండలంలో జిన్నూరుపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు, పెన్నులు తదితర విద్యాసామగ్రిని ఉచితంగా మనకోసం మనం అనే స్వచ్ఛంద సేవా సంస్థ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖదాత, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు దేవళ్ళ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. సంస్థ అధ్యక్షుడు పడాల పెద్దిరాజు మాట్లాడుతూ దాతల సహకారంతో మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పలు సమాజహిత సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సామాగ్రి పంపిణీ నిమిత్తం దేవుళ్ళ ప్రసాద్ రూ.10వేలు అందించారని, ప్రతి సంవత్సరం విధిగా ఆయన తమ సేవాసంస్థకు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో భాగంగా దాత దేవళ్ళ ప్రసాద్ కు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు,మాజీ సొసైటీ అధ్యక్షులు దేవళ్ళ ప్రసాద్,సంస్థ సభ్యులు కలిశెట్టి కనకారావు,కలిశెట్టి లక్ష్మి,పడాల కృష్ణవేణి, సిద్ధార్థ, ఉదయ్,కేతలి నాగేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు పాల్గొన్నారు.


# జిల్లాలో వరదలపై టోల్ ఫ్రీ నెంబర్ 18002331077తో కంట్రోల్ రూమ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో వరద పరిస్థితిపై అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం జిల్లాలో వరద పరిస్థితిపై తీసుకోవలసిన ముందస్తు చర్యలపై కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరిక దృష్ట్యా జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించే అవకాశం ఉన్నదని, ఈ దృష్ట్యా ఎక్కడా ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 18002331077తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా వరద ముంపు ఉండే గోదావరి నదీ పరివాహక మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం లలో ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సమా వేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శర్మిష్ఠ, జిల్లా వ్యవసాయశాఖాధికారి భాషా, ఉద్యానవనాలు అధికారి రామ్మోహన్, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్,ట్రాన్స్కోఎస్ఈసాల్మన్‌రాజు,ప్రభృతులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**- సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు వినతి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎ) నాయకులు కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించారు. ఏలూరు ఆర్ఆర్ పేటలోని స్ఫూర్తి భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సమావేశం నిర్వహించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవన్) రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవన్) జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, బి.కె.ఎం.యూ జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామ కృష్ణ, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు పి.బి.వి. సుబ్రహ్మణ్యం,కె.ఎస్.ఎన్ మూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం. కృష్ణ చైతన్య మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చినహామీలు అమలు కోసం చర్యలు చేపట్టాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.